ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ. 27.03.2026 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. అయోధ్య రామజన్మభూమితో సహా దేశవ్యాప్తంగా రామాలయాల్లో ఈ రోజు శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి.
2. ప్రపంచవ్యాప్తంగా ఘర్షణలు జరుగుతున్న చోట్ల శాంతి పరిరక్షక చర్యలు పటిష్టం చేయాలని విదేశాంగ మంత్రి డాక్టర్ జై శంకర్ జీ7 విదేశాంగ మంత్రుల సమావేశంలో చెప్పారు.
3. శాసన సభ ఎన్నికలు జరగనున్న కేరళలో నిన్న నామినేషన్ల దాఖలు ముగిసింది. అస్సాంలో ప్రచారం ఊపందుకుంటోంది.
4. ఖేలవ ఇండియా గిరిజన క్రీడలలో కర్ణాటకకి చెందిన మణికంఠ ఈత పోటీల్లో బంగారు పతకాల హ్యాట్రిక్ సాధించారు.

----------------------------

**UP - RAM NAVAMI**

అయోధ్య రామాజన్మభూమితో సహా దేశవ్యాప్తంగా రామాలయాల్లో ఈ రోజు శ్రీరామ నవమి వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. ఉత్తరప్రదేశ్‌లో పండుగను భక్తిశ్రద్ధలతో జరుపుకుంటున్నారు. ఈ వేడుకల్లో ప్రధాన ఆకర్షణ అయోధ్యలో జరగనుంది; ఇక్కడ శ్రీరామ జన్మభూమి ఆలయంలో సూర్య స్నానం (సూర్య తిలకం) కార్యక్రమం జరుగుతుంది. ఈ కార్యక్రమాన్ని దూరదర్శన్ ప్రత్యక్ష ప్రసారం చేయనుంది. రామ నవమి వేడుకల కోసం వేలాది మంది భక్తులు అయోధ్యకు చేరుకున్నారు. వివిధ దేవాలయాల్లో శ్రీరాముడిని దర్శించుకోవడానికి ముందు భక్తులు సరయూ నదిలో 'రామ్ కీ పైడి' వద్ద పవిత్ర స్నానాలు ఆచరిస్తున్నారు. శ్రీరాముడి జన్మదిన వేడుకల కోసం అయోధ్యలోని 5,000 కంటే ఎక్కువ

దేవాలయాలను ఎంతో ఘనంగా అలంకరించారు. శ్రీరామ జన్మభూమి ఆలయంలో ఉదయం శ్రీరామునికి అభిషేకం జరిగిన తర్వాత, సరిగ్గా మధ్యాహ్నం 12:00 గంటలకు గర్భగుడిలో సూర్య తిలకం కార్యక్రమం జరుగుతుంది. ఆ సమయంలో దాదాపు నాలుగు నిమిషాల పాటు సూర్యకాంతి కిరణాలు నేరుగా స్వామివారి నుదుటిపై ప్రసరించి, ఒక దివ్యమైన చారిత్రాత్మకమైన దృశ్యాన్ని ఆవిష్కరిస్తాయి. ఆ తర్వాత స్వామివారికి 56 రకాల నైవేద్యాలను (ఛప్పన్ భోగ్) సమర్పిస్తారు. ఈ సందర్భంగా ఆలయ గర్భగుడిలో ఒక 'ఫూల్ బంగ్లా' (పూల అలంకరణ)ను సిద్ధం చేశారు. భక్తుల రద్దీకి అనుగుణంగా తెల్లవారుజాము నుండి అర్ధరాత్రి వరకు ఆలయాన్ని దర్శనాల కోసం తెరిచి ఉంచుతారు. మరొక భారీ వేడుక ఈరోజు సాయంత్రం చిత్రకూట్‌లోని మందాకిని నదీ తీరంలో జరగనుంది, ఇక్కడ రామ నవమి మహా వేడుకల్లో భాగంగా సుమారు 22 లక్షల దీపాలను వెలిగించనున్నారు.

**NSD**

-----------------------

**JAISHANKAR - G7 FMM**

ప్రపంచవ్యాప్తంగా ఘర్షణలు జరుగుతున్న చోట్ల శాంతి పరిరక్షక చర్యలు పటిష్టం చేయాలని విదేశాంగ మంత్రి డాక్టర్ జి శంకర్ g 7 విదేశాంగ మంత్రుల సమావేశంలో చెప్పారు. యునైటెడ్ నేషన్స్ భద్రతా మండలి సంస్కరణల ఆవశ్యకతను, శాంతి పరిరక్షణ చర్యలను క్రమబద్ధీకరించడాన్ని  మానవతా సహాయ సరఫరా వ్యవస్థలను బలోపేతం చేయడాన్ని ప్రముఖంగా ప్రస్తావించారు. జి7 విదేశాంగ మంత్రుల సమావేశం ఫ్రాన్స్‌లోని Abbaye des-Vaux-de-Cernayలో జరుగుతోంది. ప్రపంచ వ్యవస్థలో తీసుకురావాల్సిన సంస్కరణల గురించి తాను మాట్లాడినట్లు డాక్టర్ జైశంకర్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో తెలిపారు. ముఖ్యంగా ఇంధన సవాళ్లు, ఎరువుల సరఫరా  ఆహార భద్రతకు సంబంధించి అభివృద్ధి చెందుతున్న దేశాలకు ఉన్న ఆందోళనలను ఆయన లేవనెత్తారు. జి7 విదేశాంగ మంత్రుల సమావేశంలో పాల్గొనేందుకు విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి రెండు రోజుల పర్యటన నిమిత్తం ఫ్రాన్స్‌కు వెళ్లారు.

**NSD**

-----------------------

**REV EVE KERALAM NOMINATION**

కేరళ అసెంబ్లీ ఎన్నికలకు నామినేషన్ పత్రాల ఉపసంహారణ గడువు నిన్నటితో ముగిసింది. మొత్తం 140 అసెంబ్లీ నియోజకవర్గాల నుండి 117 మంది అభ్యర్థులు తమ నామినేషన్లను ఉపసంహారించుకున్నారు. అంతకుముందు ఈ 140 నియోజకవర్గాలకు గాను మొత్తం 2,125 నామినేషన్లు దాఖలు కాగా, వాటిలో 1,651 నామినేషన్లు ఆమోదం పొందాయి. అదే సమయంలో పరిశీలనప్రక్రియలో 357 నామినేషన్లు తిరస్కరణకు గురయ్యాయి. ఇదిలా ఉండగా, అసెంబ్లీ ఎన్నికలకు సంబంధించిన తుది ఓటర్ల జాబితాను ప్రచురించినట్లు రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి తెలిపారు. అసోం ఎన్నికలలో నిన్న చివరి రోజున 67 మంది అబియారతులు తమ నామినేషన్లు ఉపసంహారించుకున్నారు. దీనితో మొత్తం 722 మంది పోటీలో మిగిలారు. పోలింగ్‌కు కేవలం రెండు వారాలు మాత్రమే సమయం ఉండటంతో రాష్ట్రవ్యాప్తంగా అసెంబ్లీ ఎన్నికల ప్రచారం భారీగా ఊపందుకుంది. రాజకీయ పార్టీలు తమ ప్రచార వేగాన్ని పెంచాయి, అభ్యర్థులు ర్యాలీలు, బహిరంగ సభలు, ఇంటింటి ప్రచారాల ద్వారా ఓటర్లను చురుగ్గా కలుస్తున్నారు. అత్యంత ప్రతిష్టాత్మకమైన నియోజకవర్గాల్లో ఒకటైన జోర్హాట్‌లో అస్సాం ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు, కాంగ్రెస్ అభ్యర్థి గౌరవ్ గొగోయ్ వరుస ఎన్నికల సమావేశాలు, ర్యాలీలు నిర్వహించారు. ఆయన ఇక్కడ బిజెపి అభ్యర్థి, ప్రస్తుత ఎమ్మెల్యే హితేంద్ర నాథ్ గోస్వామితో పోటీ పడుతున్నారు. హితేంద్ర నాథ్ గోస్వామికి ఆరోసారి ఈ స్థానాన్ని గెలవాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. బిజెపి సీనియర్ నాయకుడు, ముఖ్యమంత్రి హిమంత బిస్వా శర్మ కూడా పలు కీలక నియోజకవర్గాల్లో ఎన్నికల ర్యాలీలు నిర్వహించారు. కేంద్ర హోంమంత్రి అమిత్ షా ఈ నెల 29న అసోంలో పర్యటించి, బిజెపి అభ్యర్థులకు మద్దతుగా తిహు ధేకియాజులి నియోజకవర్గాల్లో జరిగే ఎన్నికల ర్యాలీలలో ప్రసంగిస్తారు. కాంగ్రెస్ దాని మిత్రపక్షాలు కూడా రాబోయే రోజుల్లో తమ స్టార్ క్యాంపెయినర్లను రంగంలోకి దించేందుకు సిద్ధమయ్యాయి. త్రిపుర అసెంబ్లీ ఉపఎన్నికలకు నామినేషన్ల ఉపసంహారణ గడువు నిన్న ముగియడంతో ధర్మనగర్ అసెంబ్లీ ఉపఎన్నిక ప్రక్రియ ఊపందుకుంది. బరిలో ఉన్న ఆరుగురు అభ్యర్థులలో ఎవరూ తమ నామినేషన్లను ఉపసంహారించుకోలేదని సబ్ డివిజనల్ మేజిస్ట్రేట్

రిటర్నింగ్ అధికారి దేబజాని చౌదరి తెలిపారు.

**NSD**

------------------------

## AP - BUS ACCIDENT

ఆంధ్రప్రదేశ్ లో మార్కాపురం జిల్లా రాయవరం సమీపంలో జరిగిన బస్సు ప్రమాదంలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఎక్స్‌గ్రేషియా (పరిహారం) చెల్లించనున్నట్లు ముఖ్యమంత్రి ఎన్. చంద్రబాబు నాయుడు నిన్న ప్రకటించారు. తీవ్రంగా గాయపడి ప్రస్తుతం చికిత్స పొందుతున్న వారికి ఒక్కొక్కరికి రెండు లక్షల రూపాయల చొప్పున చెల్లించాలని ఆయన అధికారులను ఆదేశించారు. రాయవరం ప్రమాదంపై సమగ్ర విచారణ జరపాలని ఆదేశించిన ఆయన, విచారణలో తేలిన అంశాల ఆధారంగా తగిన చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు.

**NSD**

------------------------

## REV WEST ASIA – CONFLICT

గడచిన ఆరు గంటలలో పశ్చిమాసియా సంక్షోభం మరింత తీవ్రమైంది, ఇరాన్ లోపలి ప్రాంతాల్లో కూడా తాజా దాడులు జరిపినట్లు ఇజ్రాయెల్ ప్రకటించింది. లెబనాన్ వ్యాప్తంగా తన సైనిక చర్యలను విస్తరించింది. హార్ముజ్ జలసంధిలో నౌకల రాకపోకలను అడ్డుకునే ప్రయత్నాల వెనుక కీలక వ్యక్తిగా ఉన్న ఇరాన్ రివల్యూషనరీ గార్డ్ నేవీ సీనియర్ కమాండర్ అలీరెజా తంగ్‌సిరిని హతమార్చినట్లు ఇజ్రాయెల్ ధృవీకరించింది. మార్చి రెండవ తేదీ నుండి ఇజ్రాయెల్ జరిపిన దాడులలో 120 మందికి పైగా పిల్లలతో సహా కనీసం 1,094 మంది మరణించారని లెబనాన్ ఆరోగ్య మంత్రిత్వ శాఖ తెలిపింది. మరోవైపు, ఈ ఉద్రిక్తతలు తమ దేశానికి వ్యాపించకుండా నిరోధించడానికి సిరియా సైన్యం సిరియా-లెబనాన్ సరిహద్దు వెంబడి తమ స్థానాలను పటిష్టం చేసుకుంది, మరో పక్క చర్చలు విఫలమైతే మరిన్ని పర్యవసానాలు ఉంటాయని హెచ్చరిస్తూ అమెరికా ఇరాన్ పై  ఒత్తిడిని పెంచింది. అమెరికా కాల్పుల విరమణ ప్రతిపాదనను ఇరాన్ అధికారులు తిరస్కరించారు, దానిని ఏకపక్షంగా అభివర్ణిస్తూ బదులుగా తమ స్వంత షరతులను సమర్పించారు. ఇరాన్ ఆరోగ్య అధికారులు ఈ ఘర్షణలో

మరణించిన వారి సంఖ్యను కనీసం 1,937 కి పెరిగిపోనడాని చెప్పారు. కి నవీకరించారు. యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ (యూఏఈ) లో, ఈ రోజు ఇరాన్ నుండి ప్రయోగించిన 15 బాలిస్టిక్ క్షిపణులను 11 డ్రోన్లను వైమానిక రక్షణ వ్యవస్థలు అడ్డుకున్నాయి.

**NSD**

------------------------

**TRUMP-HORMUZ DEADLINE**

**ట్రంప్ - హార్ముజ్ గడువు:** హార్ముజ్ జలసంధిని తెరవడానికి ఇరాన్‌కు విధించిన గడువును అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ ఏప్రిల్ 6 వరకు పొడిగించారు. ఇరాన్ ఇంధన ప్లాంట్లపై బాంబు దాడులు చేయడాన్ని ప్రస్తుతానికి నిలిపివేస్తున్నట్లు ట్రంప్ ఒక సోషల్ మీడియా పోస్ట్‌లో పేర్కొన్నారు. ఇదే సమయంలో వేలాది మంది అదనపు అమెరికా సైనికులు ఈ ప్రాంతానికి చేరుకుంటున్నారు.

**NSD**

------------------------

**PUTIN-GULF CONFLICT**

గల్ఫ్ సంక్షోభం వల్ల ప్రపంచానికి కలగబోయే తీవ్రమైన పరిణామాలను ఎవరూ ఊహించలేరని రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ అన్నారు. ప్రపంచవ్యాప్తంగా జీవితాలను అతలాకుతలం చేసి, ఆర్థిక వృద్ధిని మందగించేలా చేసిన కోవిడ్ మహమ్మారితో ఆయన ఈ పరిస్థితిని పోల్చారు.

**NSD**

------------------------

**Balendra Shah**

రాష్ట్రీయ స్వతంత్ర పార్టీ (RSP) నాయకుడు బాలేంద్ర షా ఈరోజు నేపాల్ ప్రధానమంత్రిగా ప్రమాణ స్వీకారం చేయనున్నారు. మధ్యాహ్నం 12:34 గంటలకు ఖాట్మండులోని శీతల్ నివాస్‌లోని రాష్ట్రపతి కార్యాలయంలో ఈ ప్రమాణ స్వీకార మహోత్సవం జరగనుంది. బాలేంద్ర షా నిన్న ఆర్ఎస్పీ పార్లమెంటరీ పార్టీ నేతగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు, తద్వారా నేపాల్ దేశపు అత్యంత పిన్న వయస్కుడైన ఎన్నికైన ప్రధానమంత్రి కావడానికి ఆయనకు మార్గం సుగమమైంది.

**NSD**

------------------------

**IPL - SECOND PHASE**

భారత క్రికెట్ నియంత్రణ మండలి (బిసిసిఐ) ఇండియన్ ప్రీమియర్ లీగ్ (ఐపీఎల్) 2026 సీజన్‌కు సంబంధించిన రెండవ దశ షెడ్యూల్‌ను విడుదల చేసింది. ప్లేఆఫ్స్ వేదికల వివరాలను తర్వాత తేదీలో పంచుకోనున్నారు.

**NSD**

------------------------

**KHELO INDIA**

ఖేలో ఇండియా ట్రైబల్ గేమ్స్ రెండవ రోజైన నిన్న ఛత్తీస్‌గఢ్‌లో ఈత (స్విమ్మింగ్), వెయిట్‌లిఫ్టింగ్, హాకీ  ఫుట్‌బాల్ పోటీలు జరిగాయి. కర్ణాటకకు చెందిన స్విమ్మర్ మణికంఠ ఎల్. 200 మీటర్ల ఇండివిడ్యువల్ మెడ్లే విభాగంలో స్వర్ణ పతకాన్ని కైవసం చేసుకుని, వరుసగా మూడు బంగారు పతకాలతో హ్యాట్రిక్ సాధించారు. పతకాల పట్టికలో కర్ణాటక ఎనిమిది స్వర్ణాలు, మూడు రజతాలు  ఒక కాంస్య పతకంతో అగ్రస్థానంలో కొనసాగుతుండగా, ఒడిశా ఐదు స్వర్ణాలు, ఒక రజతం  ఎనిమిది కాంస్య పతకాలతో రెండవ స్థానంలో ఉంది. మూడవ రోజైన ఈరోజు స్విమ్మింగ్, వెయిట్‌లిఫ్టింగ్, హాకీ, ఫుట్‌బాల్  రెజ్లింగ్ క్రీడల్లో పోటీలు జరగనున్నాయి.

**NSD**

------------------------

**UP - RAM NAVAMI**

In Uttar Pradesh, the festival of Ram Navami is being celebrated today with religious fervor. The main attraction of the celebration is in Ayodhya where Soorya Snan will take place at Shri Ram Janmabhoomi Temple which will be telecast live by Doordarshan. Thousands of devotees have gathered in Ayodhya for the celebrations of Ram Navami. people are taking bath in Saryu river and Ram ki Paidi before doing darshans of lord Rama in different temples. More than 5000 temples of Ayodhya are decorated in Grand manner to celebrate the birthday of lord Rama. At Shri Ram Janmabhoomi Temple, after abhishekam of Lord Ram in the morning, the

Surya Tilak will take place in the sanctum sanctorum at exactly 12:00 noon, when a beam of sunlight will fall on the forehead of the deity for approximately four minutes, creating a divine and historic spectacle. After that, 56 offerings will be made. A 'phool bangla' has been decorated in the sanctum sanctorum of the temple on this occasion. The temple will remain open for darshan from early morning till late at night to accommodate the large influx of pilgrims. Another grand celebration will take place on the banks of Mandakini river in Chitrakoot today evening where around 22 lakh Diyaas will be lit as part of Grand celebration on ramnavami.

**JAISHANKAR - G7 FMM**

External Affairs Minister Dr S Jaishankar highlighted the urgency of UNSC reforms, streamlining peacekeeping operations, and strengthening humanitarian supply chains at the G7 Foreign Ministers' Meeting (G7 FMM) session yesterday. The G7 FMM is being held at Abbaye des-Vaux-de-Cernay in France. Dr Jaishankar said in a social media post that he spoke about reform of global governance. He specifically raised Global South's concerns about energy challenges, fertiliser supplies and food security. The External Affairs Minister is on a two day visit to France to attend the G7 Foreign Ministers' Meeting.

**REV EVE KERALAM NOMINATION**

The deadline for the withdrawal of nomination papers for the Assembly elections in Keralam ended today. A total of 117 candidates withdrew their nominations from the 140 Assembly constituencies in Keralam. Earlier, 2,125 nominations were filed for the 140 constituencies, of which 1,651 were accepted. Meanwhile, 357 nominations were rejected during scrutiny. In the meanwhile, Chief Electoral Officer informed that final voters list for the Assembly elections has been published today.

**ASSAM CAMPAIGN**

In Assam, with just a fortnight remaining for polling, the campaign for the Assembly elections has gathered significant momentum across the state. Political parties have intensified their outreach, with candidates actively engaging voters through rallies, public meetings, and door-to-door campaigns. In Jorhat, one of the most high-profile constituencies, Gaurav Gogoi, the Assam Pradesh Congress Committee President and Congress

candidate, held a series of election meetings and rallies today. He is in a contest with BJP candidate and sitting MLA Hitendra Nath Goswami. Mr. Goswami also carried out extensive campaigning, reaching out to voters and highlighting various development works done during the BJP term. While Gaurav Gogoi is being projected as a chief ministerial face by the Congress, Jorhat is a bastion of Hitendra Nath Goswami, and he is aiming to win the seat for a sixth term. Senior BJP Leader and Chief Minister Hemanta Biswa Sarma also held election rallies a several key constituencies today. Union Home Minister Amit Shah will visit Assam on the 29th of this month to address election rallies in Tihu and Dhekiajuli constituencies in support of BJP candidates. The Congress and its alliance partners have also lined up their star campaigners for the coming days.<><>

**TRIPURA-ASSEMBLY ELECTION**
The election process for the Dharmanagar Assembly by-election has gained momentum, with the deadline for withdrawal of nominations concluded today. Sub-Divisional Magistrate and Returning Officer for the election, Debjani Chowdhury informed that none of the six candidates withdrew their nominations. The contest will now feature candidates from five political parties, including the ruling BJP, along with one independent candidate.

**AP - BUS ACCIDENT**
Andhra Pradesh Chief Minister N Chandrababu Naidu has announced an ex-gratia of five lakh rupees each to the families of those who lost lives in the bus accident near Rayavaram in Markapuram district yesterday. He also directed that two lakh rupees each be paid to those who sustained serious injuries and are currently undergoing treatment. The State Cabinet expressed deep grief over the loss of lives in the accident and conveyed its heartfelt condolences to the bereaved families. The Chief Minister instructed officials to ensure the best possible medical treatment for the injured and to closely monitor their recovery. szHe further ordered a comprehensive inquiry into the Rayavaram accident and directed that appropriate action be taken based on the findings.

**REV EVE WEST ASIA – CONFLICT**
The West Asia conflict has intensified over the past six hours, with Israel reporting fresh strikes inside Iran and expanding operations across

Lebanon. Israeli officials say their forces carried out a wave of attacks in the central Iranian city of Isfahan and confirmed the killing of Alireza Tangsiri, a senior commander in Iran's Revolutionary Guard navy, describing him as a key figure behind attempts to disrupt shipping in the Strait of Hormuz. Israeli forces also struck targets in southern Lebanon, including Tyre and Kfar Roummane, while issuing evacuation warnings to residents south of the Zahrani River. One Israeli soldier was reported killed during combat operations. Lebanon's Health Ministry says at least 1,094 people have been killed in Israeli strikes since the second of March, including more than 120 children, as fighting continues in southern areas. Meanwhile, the Syrian army has reportedly reinforced positions along the Syrian-Lebanese border to prevent spillover. United States has stepped up pressure on Tehran, warning of further consequences if negotiations fail. Iranian officials have rejected a U.S. ceasefire proposal, calling it maximalist, and instead presented their own conditions for any deal. health authorities in Iran updated the death toll from the conflict to at least 1,937. In the United Arab Emirates, air defences intercepted 15 ballistic missiles and 11 drones launched from Iran today.

## TRUMP-HORMUZ DEADLINE

US President Donald Trump has extended his deadline for Iran to open the Strait of Hormuz to April 6. In a social media post, Trump said he will hold off on bombing Iran's energy plants. Meanwhile, thousands more US troops neared the region.

## PUTIN-GULF CONFLICT

Russian President Vladimir Putin has said that no one can foresee Gulf conflict's grave consequences for the world. He compared the situation with Covid pandemic which globally impacted life and slowed down growth.

## Balendra Shah

Rastriya Swatantra Party (RSP) leader Balendra Shah will be sworn-in as Prime Minister of Nepal today. The swearing-in ceremony will be held at the President's Office in Sheetal Niwas in Kathmandu at 12.34 pm local time. Balendra Shah was elected as the leader of the RSP Parliamentary party yesterday, paving his way to become Nepal's youngest elected prime minister.

**IPL - SECOND PHASE**

The Board of Control for Cricket in India (BCCI) has released the schedule for the second phase of the Indian Premier League (IPL) 2026. The details regarding the venues for the Playoffs will be shared at a later date.

**KHELO INDIA**

On the second day of Khelo India Tribal Games, competitions in swimming, weightlifting, hockey and football were held in Chhattisgarh yesterday. Karnataka swimmer Manikanta L. clinched the gold medal in the 200 metres individual medley, completing a hat-trick of gold medals.. In the medal tally, Karnataka is leading with eight gold, three silver medals and one bronze medals, while Odisha is in second place with five gold, one silver and eight bronze medals. On the third day today, events in swimming, weightlifting, hockey, football and wrestling will be held.